# ఇల్లెందులో చరిత్ర తిరగ రాస్తాం

- అమ్మకాలు, అభివృద్ధికి జరుగుతున్న ఎన్నికలు
- నన్ను ఓడించేందుకు జిల్లాలో కుట్ర
- పార్టీని వీడిన వారు పశ్చాత్తాప పడతారు
- రూ.3,002.19 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం
- ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే హరిప్రియ



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ, పక్కన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

ఇల్లెందు, నవంబర్ 9: ఇల్లెందు నియోజకవర్గంలో మొదటి సారీ బీఆర్ఎస్ గెలిచి గులాబి జెండా ఎగురవేసి చరిత్ర సృష్టించి ఇల్లెందులో చరిత్ర తిరగ రాస్తామని ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. అమ్మకాలు, కొనుగోలుకు, అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు. తాను పార్టీ మారిన అనంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.1814.40కోట్లు, సంక్షేమ పథకాలకు రూ.1187.79 కోట్లు నిధులు తీసుకొచ్చానన్నారు. కానీ నేడు ఎన్నికలకు ముందు పార్టీ మారుతున్న నాయకులు ఏం ఆశించి ఇతర పార్టీలో ఎందుకు చేరుతున్నారో ప్రజలు అలోచించాలన్నారు. కేవల తమ స్వలాభం కోసం పార్టీలు మారుతున్న నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన నాయకులతో పనిచేసిన సెకండ్ క్యాడర్ కసితో పనిచేస్తున్నారన్నారు. పార్టీని నమ్ముకొని ప్రజలున్నారే తప్ప నాయకులను కదన్నారు. పార్టీని వీడి పోయిన వారంత పశ్చాత్తప పడతారని పేర్కొన్నారు. ఇల్లెందు చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఇచ్చారన్నారు. నియోజకవర్గంలో 40 ఏళ్లుగా ఎదురు చూస్తున్న గిరిజనులకు 48,300 ఎకరాల పోడు భూములకు పట్టాలిచ్చారన్నారు. ఇల్లెందు వాసుల కోసం బస్ డిపోను ప్రారంభించుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ, సహకారంతో ఇంతటి అభివృద్ధి చేసిన మీ ఆడ బిడ్డను ఓడించేందుకు అనేక కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టికెట్ వచ్చిన దగ్గర నుంచి, బీ ఫాం అందజేసే వరకూ కుట్ర పూరిత రాజకీయాలకు ఖమ్మం జిల్లాలో తెరలేపారన్నారు. వీటన్నీటికి సమాధానంగా ఇల్లెందు నియోజకవర్గ ప్రజలే తనకూ అండగా నిలబడతారని కోరారు. 5 సంవత్సరాల పాటు నన్ను నడిపించి, కరోనా కష్టసమయంలో కూడా తోడుగా నిలబడ్డారని గుర్తుచేశారు. నా గెలుపు కోసం ఎన్నికల ఇన్‌చార్జి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, నాయకులు, ప్రజలు పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

### ముఖ్యమంత్రి సభతోనే గెలుపు ఖాయమైంది.. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఈ నెల 1వ తేదిన జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు వచ్చిన వేలాది మంది ప్రజలను చూసిన తర్వాత ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ గెలుపు ఖాయమైందని ఎంపి వద్దిరాజు రవిచంద్ర తేల్చిచెప్పారు. సుమారు 50వేల మెజార్టీతో హరిప్రియ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గత 75 రోజులుగా కష్టపడుతున్న కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు ధన్యవదాలు తెలిపారు. ఇదే నిబద్ధతతో పనిచేసి గెలుపు కోసం కృషి చేద్దామని విజ్ఞప్తి చేశారు. రెండోవసారి హరిప్రియను గెలిపించి నియోజవర్గ చరిత్రను తిరగ రాయాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యేతోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మహబుబాబాద్ జడ్పి చైర్మన్ ఆంగోత్ బిందు, టీబీజీకేఎస్ ఇల్లెందు ఏరియా ఉపాధ్యక్షుడు ఎస్ రంగనాథ్, జడ్పీటీసీ ఉమాదేవి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో 16 నామినేషన్లు దాఖలు

ఇల్లెందు, నవంబర్ 9: ఇల్లెందు నియోజకవర్గ శాసన సభ ఎన్నికకు గురువారం 14మంది అభ్యర్థులు 16 నామినేషన్‌లు దాఖలు చేశారని ఆర్‌వో జే కాశయ్య తెలిపారు. బీఆర్ఎస్ నుంచి బానోత్ హరిప్రియ రెండు సెట్లు, కాంగ్రెస్ పార్టీ నుంచి కోరం కనకయ్య, బీజేపీ నుంచి ధరావత్ రవీంద్రనాయక్, సీపీఎం నుంచి దుగ్గి కృష్ణ, బహుజన ముక్తి పార్టీ నుంచి రమణాల లక్ష్మయ్య, స్వతంత్ర అభ్యర్థులుగా భూక్యా మంగిలాల్, మెస్సు ఉషారాణి రెండు సెట్లు, పోలెబొయిన రవి, సూర్నపాక నాగేశ్వరరావు, మోకాళ్ల కృష్ణ, ముక్తి రాజు, గుగులోత్ భద్రు, గుమ్మడి అనురాధ, వెంకట ప్రవీణ్‌కుమార్ నామినేషన్ పత్రాలను ఆర్‌వోకు అందజేశారు.

## బీఆర్ఎస్‌లో చేరిన వైఎస్ఆర్‌టీపీ మండల అధ్యక్షుడు



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

టేకులపల్లి, నవంబర్ 9: వైఎస్ఆర్‌టీపీ మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ నాయక్ గురువారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ సమక్షంలో చేరారు. ఆమె బాలాజీనాయక్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరానన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఎన్నికల మేనిఫెస్టోలో కొత్తగా అనేక సంక్షేమ పథకాలు కేసీఆర్ బీమా వల్ల అందరికీ మేలు జరుగుతుందని, అభివృద్ధి నచ్చి పార్టీలో చేరానన్నారు. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పార్టీని నమ్ముకొని వచ్చిన ప్రతిఒక్కరికీ అండగా ఉంటామని కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, బోడ బాలు నాయక్, రామనాయక్, కిషన్ నాయక్, చీమల సత్యనారాయణ, తేజావత్ రవి, జాటోత్ నరేశ్ పాల్గొన్నారు.

# తెలంగాణకు బీఆర్ఎస్సే రక్ష..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు

- త్వరలో జరుగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే
- ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే హరిప్రియ

బయ్యారం, నవంబర్ 9: రాష్ట్రానికి బీఆర్ఎస్ రక్షా అని ఇల్లెందు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియానాయక్ అన్నారు. గురువారం మండలంలోని ఉమ్మడి మిర్యాల పెంట పంచాయతీ చింతలతండా, బోటితండా, సాంభతండా, పత్యాతండా, నర్సతండా, లక్ష్మీపురం గ్రామాల్లో న్యూడెమోక్రసీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 250 కుటుంబాలు ఎమ్మెల్యే హరిప్రియ, జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు . వీరికి హరిప్రియ, బిందు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నాడు కరువు కటకాలు, వలసలతో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ స్వరాష్ట్రాన్ని సాధించి దేశంలోనే ఆగ్రగామిగా తీర్చిదిద్దారని తెలిపారు . దేశంలో ఎక్కడ లేని విధంగా కేవలం తెలంగాణలో మాత్రమే అన్ని వర్గాల ప్రజలకు లబ్ధించేకుర్చే విధంగా సంక్షేమాన్ని అందిస్తున్నారని తెలిపారు . గిరిజన గ్రామాల్లోని గిరిజనుల పోడు సమస్యను తీర్చి గిరిజన ప్రజల్లో వెలుగు నింపారని తెలిపారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఇల్లెందు నియెజకవర్గంన్ని ప్రత్యేక చోరవతో సీఎం కేసీఆర్ సహకారంతో సుమారు 18 వందల కోట్లతో అభివృద్ధి చేసుకోగలిగామని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి న్ను ఆడబిడ్డగా అశీర్వాదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాతా గణేశ్ ,ఉపాధ్యక్షుడు బానోత్ మురళీ కృష్ణ , పీఏసీఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ , సర్పంచ్‌లు తాటి వెంకన్న , వజ్జాయ్య నాయకులు ఏనుగుల ఐలయ్య, బానోత్ శ్రీను, జరుపుల శ్రీను, చెరుకుపల్లి రవి పాల్గొన్నారు.

# పార్టీని వీడిన వారికి పుట్టగతులుండవు



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్

- సీతారామ ప్రాజక్టు దారి మళ్లించి ద్రోహం చేసిన తుమ్మల
- దమ్ముంటే జడ్పీ చైర్మన్ పదవికి కోరం రాజీనామా చేయాలి
- దమ్మాలపాటికి ప్రజలే బుద్ధి చెబుతారు
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్

ఇల్లెందు రూరల్, నవంబర్ 9: బీఆర్ఎస్‌ని వీడిన వారికి పుట్టగతులుండవని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ అన్నారు. గురువారం పాతబస్టాండ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు బీఆర్ఎస్‌లో సీఎం కేసీఆర్ సముచిత స్థానం కల్పించి గౌరవాన్ని ఇస్తే స్వలాభం కోసం కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులతో కలిసి కాంగ్రెస్‌లో చేరి వెన్నుపోటు పొడిచారన్నారు. సీఎం కేసీఆర్ రోళ్లపాడు వద్ద సీతారామ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే ఆ నీటిని తన సొంత నియోజకవర్గానికి మళ్లించి ప్రజలను మోసం చేశాడన్నారు. మాజీ ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య గతంలో బీఆర్ఎస్ తరుపున పోటీ చేసి ఓటమిపాలై ఇంట్లో కూర్చున్నాడన్నారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న కోరం పరిస్థితిని గమనించిన ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియానాయక్ జడ్పీటీసీగా కనకయ్యను గెలిపించేందుకు కృషి చేశారన్నారు. ఈ విషయాన్ని మరిచి విమర్శలకు దిగడం సమంజసం కాదన్నారు. పార్టీ ఇచ్చిన కారును వినియోగించుకుంటూ, లక్ష రూపాయల వేతనం తీసుకుంటున్నాడని, దమ్ముంటే పదవికి రాజీనామ చేసి ప్రజాక్షేత్రంలో నిలబడాలని సవాల్ చేశారు. అదే విధంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా దమ్మాలపాటి వెంకటేశ్వరరావుకు టికెట్ ఇచ్చి గెలిపించి మున్సిపల్ చైర్మన్‌గా పదవి కట్టబెడితే నేడు కోటి రూపాయలకు అమ్ముడుపోయాడన్నారు. బీఆర్ఎస్‌కు రాష్ట్రంలో 60 లక్షల మంది కుటుంబసభ్యులు ఉన్నారన్నారు. కేవలం ఇద్దరు, ముగ్గురు విశ్వాసం లేని నాయకులు పోయినంత మాత్రానా బీఆర్ఎస్‌కు వచ్చే నష్టమేమీ లేదన్నారు. వీరికి ప్రజాక్షేత్రంలో ప్రజలే బుద్ది చెప్తారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జానీపాష, కౌన్సిలర్లు కటకం పద్మావతి, సామల మాధవి, తోట లలిత శారద, గిన్నారపు రజిత, ఆజామ్, సిలివేరి అనిత, నాయకులు సుధీర్‌తోత్ల, సిలివేరి సత్యనారాయణ, కొక్కు నాగేశ్వరరావు, నెమలి ధనలక్ష్మి, పీవీ కృష్ణారావు, రవినాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయంలో పూజలు చేసిన హరిప్రియ



పూజలు చేస్తున్న హరిప్రియ

ఇల్లెందు రూరల్, నవంబర్ 9: ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ ముత్యాలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. గురువారం నామినేషన్ వేసేందుకు వెళ్తున్న ఆమె జేకే బస్టాండ్ ఏరియాలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద ఆగి కొబ్బరికాయ కొట్టి పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ వేసేందుకు వెళ్తున్న సందర్భంగా ముత్యాలమ్మను దర్శించుకున్నానన్నారు. ప్రజాబలంతో పాటు దైవ కృపా ఉందని, ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తామన్నారు. నామినేషన్‌కు వేలాది తరలివచ్చి తనకు అండగా ఉంటూ విజయయాత్రలో భాగస్వామ్యం కావడం మరిచిపోలేని ఘట్టమన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, జడ్పీటీసీ ఉమాదేవి, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు ఎస్. రంగనాథ్, కౌన్సిలర్లు జేకే శ్రీనివాస్, సిలివేరి అనిత, గిన్నారపు రజిత, నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, సిలివేరి సత్యనారాయణ, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.